నవీన్‌యాదవ్‌కు మద్దతుగా సీపీఐ ప్రచారం



ఎర్రగడ్డలో ప్రచారం చేస్తున్న సీపీఐ నాయకులు

హైదర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా బుధవారం ఎర్రగడ్డ, మోతీ నగర్, సంజయ్‌నగర్, కల్యాణ్‌నగర్‌లో సీపీఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యద్శి జి.కృష్ణ, నాయకులు మనోహరి తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాలకు రావాలని ఆహ్వానం



బండి రమేష్‌ను ఆహ్వానిస్తున్న కమ్మ సంఘం ప్రతినిధులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కమ్మ సంఘం కార్తీక వనభోజనాలను ఈ నెల 16న మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గురువారం పిన్నమనేని రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వాహకులు కమ్మ సంఘాల కన్వీనర్ బండి రమేష్‌ను కలిసి ఆహ్వానపత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ తిలక్, కిలారి శ్రీనివాస్ బాబు, సిరిపురపు మధు, గాదెల అనిల్ కుమార్, వేజెండ్ల కిషోర్ బాబు, కందుల సందీప్ ఉన్నారు.

'సర్కారు దవాఖానాలను బలోపేతం చేయాలి'

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సర్కారు దవాఖానాల బలోపేతానికి ఎంబీఏ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సు అభ్యర్థులతో పోస్టులను భర్తీ చేయాలని టీ-హెచ్‌హెచ్ఏఏ (తెలంగాణ హెల్త్‌కేర్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేషన్) అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సర్కిల్, నాన్ సర్కిల్‌గా విభజించడం వల్ల పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉందని, దీనివల్ల వైద్యులపై భారం తగ్గి రోగులకు మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. ఇప్పటికే ఎన్‌హెచ్ఆర్ఎం స్కీమ్ ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, ఏపీతో పాటు ఏఐఐఎంఎస్, సెయిల్ విజయవంతంగా అమలు అవుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గాంధీ ఆస్పత్రిలో ప్రయోగాత్మకంగా మొదలు పెట్టినా క్షేత్రస్థాయిలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలు జరగడం లేదన్నారు. రైజింగ్ తెలంగాణలో ఆరోగ్యంపై మరింత శ్రద్ధ కనబర్చాలంటే జీవోను అమలు చేయాలన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 40, బెండకాయ 45, పచ్చి మిర్చి 23, బజ్జి మిర్చి 28, కాకరకాయ 45, బీరకాయ 40, క్యాబేజీ 18, బీన్స్ 75, క్యారెట్ 65, గోబి పువ్వు 30, దొండకాయ 40, చిక్కుడు కాయ 50, గోరు చిక్కుడు 65, బీట్‌రూట్ 45, క్యాప్సికం 40, ఆలుగడ్డ 28, కీర 20, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 45, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం

అల్లాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ మోతీనగర్‌లోని కమ్యూనిటీ హాల్ ఆవరణలో నేడు బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం జరగనుందని జనసేన పార్టీ నేత, కాపు సంఘం ప్రతినిధి దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు. సాయంత్రం 6 గంటలకు జరగనున్న ఈ కార్యమానికి బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. లక్ష్మణ్, ఎమ్మెల్యే మల్క కొమురయ్య, అపెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్య, సామాజిక నాయకుడు ఆలపాటి లక్ష్మీనారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): చదువుకు పేదరికం అడ్డుకాకూడదని జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అన్నారు. ఈ మేరకు శ్రీకృష్ణ దేవరాయ కాపు యువసేన ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీలో నివాసం ఉంటున్న ఏడిద సుబ్రమణ్యం, మణి దంపతుల ఇద్దరు పిల్లలకు రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు ఎల్.రాజా, గోగిశెట్టి భాస్కర్, బావిశెట్టి గోపి, హెచ్ఎన్ చైతన్య, జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు ఉన్నారు.

కాలనీల్లో కుక్కల బెడద

అల్లాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని అనేక కాలనీలలో కుక్కల బెడద అధికంగా ఉంది. కొన్ని రోజులుగా కుక్క కాటుకు గురై ప్రజలు గాయాలపాలవుతుండగా బల్దియా సిబ్బంది పట్టించుకోవటం లేదని స్థానికులు వాపోతున్నారు. ఉదయం వాకింగ్‌కు వెళ్దామంటే వీధి కుక్కల బెడదతో వెళ్లలేని పరిస్థితి నెలకొందని సీనియర్ సిటిజన్లు అంటున్నారు. డివిజన్‌లోని పర్వత్ నగర్, వివేకానంద నగర్, సఫ్దర్ నగర్ ఇలా అన్ని ప్రాంతాల్లో వీధి కుక్కలు స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. చిన్నారులను సైతం తల్లిదండ్రులు ఆరుబయట ఆడుకోనివ్వని పరిస్థితి కాలనీ వీధుల్లో ఏర్పడింది. కొత్త వారు కనిపించినా, ద్విచక్రవాహనంపై కుక్కల ముందు నుంచి వెళ్లాలన్నా జనం భయపడుతున్నారు. అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సెవెన్‌హిల్స్ దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్



కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-5లోని సీతారామచంద్ర ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు



కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని వరసిద్ధి వినాయక ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు

ఆలయాలకు కార్తీక పౌర్ణమి శోభ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా గురువారం ఆలయాలకు భక్తులు పోటెత్తారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, కైత్లాపూర్, ఆంజనేయనగర్ ప్రాంతాల్లోని ఆలయాలకు ఉదయం 6 గంటల నుంచే స్వామివార్లను దర్శించుకొని ప్రమిదలు వెలిగించారు. కేపీహెచ్‌బీ మూడోఫేజ్ వరసిద్ధి వినాయక ఆలయం, రోడ్డు నంబర్-5లోని సీతారామచంద్ర ఆలయాల్లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాల్లో జంటలు పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. అన్నవరం నుంచి తెప్పించిన ప్రసాదాలను వ్రతంలో కూర్చున్న దంపతులకు అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్న సమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్‌లో..

హైదర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలోని శైవాలయాల్లో భక్తులు దీపారాధన, సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు.

ఎమ్మెల్యే గాంధీ పూజలు..

హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట్ రోడ్డు లోని జరిగిన సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప భక్తులకు భిక్షను వడ్డించారు.



నిజాంపేట రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న భక్తులు



హెచ్ఎంటీహిల్స్ రామాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



ఆరోఫేజ్‌లోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రమిదలు వెలిగిస్తున్న భక్తులు

సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలి

- కార్పొరేటర్ పగుడాల శిరీష

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష అన్నారు. ఈ మేరకు గజ్వేల్ ఇన్‌చార్జి ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్‌తో కలిసి ఎర్రగడ్డలో ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి సునీతను అసెంబ్లీకి పంపించాలని ఓటర్లను కోరారు.



ఎర్రగడ్డ డివిజన్ శాస్త్రినగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

ఎర్రగడ్డలో..

కూకట్‌పల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగిపోయేలా ప్రజలు తీర్పు ఇవ్వాలని, బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం ఎర్రగడ్డలో సిద్దిపేట ఎన్నికల పరిశీలకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కూకట్‌పల్లి సీనియర్ నాయకులు పెద్ద భాస్కర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రచారంలో ఎమ్మెల్యేలు..

హైదర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్‌లోని శాస్త్రినగర్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓట్లు వేసి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రంగలాల్‌కుంట చెరువుకు నూతన కళ

పునరుద్ధరణ పనులు పూర్తి ● ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, అధికారులు



పనులు పూర్తయిన తర్వాత రంగలాల్‌కుంట

రాయదుర్గం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మన భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన జీవితం ఇవ్వాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి నానక్‌రాంగూడలోని రంగలాల్‌కుంట చెరువు సుందీరకరణలో భాగంగా ప్రొడక్ట్, ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్ సేవల సంస్థ వర్చుసా కార్పొరేషన్ తన సీఆర్ఎస్ ఫండ్స్ ద్వారా జీహెచ్ఎంసీ భాగస్వామ్యంతో పనులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా చెరువును బుధవారం కార్పొరేటర్లు గంగాధర్‌రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, టీజీఐఐసీ జోనల్ కమిషనర్ కవి, జిటెక్ యాడ్స్ సొల్యూషన్స్ వైస్ ప్రెసిడెంట్ మాధురి దుగ్గిరాల తదితరులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. రంగలాల్‌కుంట సరస్సు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజ భాగస్వామ్యంతో సాధ్యమైందన్నారు. మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీటి చెరువుగా మారిందన్నారు. మోహిత్‌శర్మ, శ్రీనివాస్, సుబ్బారావు, రాహుల్ శర్మ, రేఖ, శ్రీనివాసన్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్ పాకాల, నాయకులు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ధర్మానాయక్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న గిరిజన సంఘం నాయకులు

హైదర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధర్మానాయక్ చిత్రపటానికి గిరిజన సంఘం నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన సంఘాన్ని ఏర్పాటు చేసిన నాయకుడని, గిరిజన హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో గిరిన సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చిరంజీవి, అధ్యక్షుడు శివ కుమార్, జిల్లా సీనియర్ నాయకులు కృష్ణా నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్వాలాతోరణం వేడుకలు

భెల్‌కాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి, జ్వాలాతోరణం వేడుకలను భెల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. సతీ సమేతుడైన శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలను సుగంధ పుష్పాలు, ముత్యాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పల్లకీపై ఊరేగించారు. దేవాలయ గోపురం ఎదుట ఏర్పాటు చేసిన జ్వాలాతోరణం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఉత్సవ మూర్తులను తోరణం కింద నుంచి ఊరేగించారు. పౌర్ణమి సందర్భంగా యోగేశ్వర స్వామికి మహాన్యాసక ఏకాదశ రుద్రాభిషేకం, విశేష ఫల పంచామృతాభిషేకం జరిగాయి. లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా దీపోత్సవం నిర్వహించారు.

పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో కార్పొరేటర్ దొడ్ల



సమావేశంలో పాల్గొన్న పాస్టర్లతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో అపోస్టోలిక్ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ చర్చిలో జరిగిన శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. క్రిస్టియన్ ఫెలోషిప్ సమావేశంలో పాస్టర్స్ అందరినీ ఒకేవేదికపై కలవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పోశెట్టిగౌడ్, రాందాస్‌గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, పాస్టర్స్ శామ్యూల్, ఆర్‌డీ ప్రసాద్, టీఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, అధికారులు

రంగలాల్‌కుంట చెరువుకు నూతన కళ

రాయదుర్గం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మన భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన జీవితం ఇవ్వాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి నానక్‌రాంగూడలోని రంగలాల్‌కుంట చెరువు సుందీరకరణలో భాగంగా ప్రొడక్ట్, ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్ సేవల సంస్థ వర్చుసా కార్పొరేషన్ తన సీఆర్ఎస్ ఫండ్స్ ద్వారా జీహెచ్ఎంసీ భాగస్వామ్యంతో పనులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా చెరువును బుధవారం కార్పొరేటర్లు గంగాధర్‌రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, టీజీఐఐసీ జోనల్ కమిషనర్ కవి, జిటెక్ యాడ్స్ సొల్యూషన్స్ వైస్ ప్రెసిడెంట్ మాధురి దుగ్గిరాల తదితరులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. రంగలాల్ కుంట సరస్సు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజ భాగస్వామ్యంతో సాధ్యమైందన్నారు. మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీటి చెరువుగా మారిందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మోహిత్‌శర్మ, శ్రీనివాస్, సుబ్బారావు, రాహుల్ శర్మ, రేఖ, శ్రీనివాసన్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్ పాకాల, నాయకులు సంజీవరెడ్డి, మంత్రి ప్రగడ సత్యనారాయణ, నాయినేని చంద్రకాంత్ రావు, ఎండీ ఇబ్రహీం, విష్ణువర్ధన్‌రెడ్డి, అనిల్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం, సురేష్‌నాయక్, ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో కార్పొరేటర్ దొడ్ల

హైదర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో అపోస్టోలిక్ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ చర్చిలో జరిగిన శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. క్రిస్టియన్ ఫెలోషిప్ సమావేశంలో పాస్టర్స్ అందరినీ ఒకేవేదికపై కలవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పోశెట్టిగౌడ్, రాందాస్‌గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, పాస్టర్స్ శామ్యూల్, ఆర్‌డీ ప్రసాద్, టీఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పాస్టర్లతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

బీఆర్ఎస్‌లో చేరికలు

చందానగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ గంగారానికి చెందిన శేరిలింగంపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారం సునీల్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి ఆధ్వర్యంలో చేరిన వారికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి, సంగారెడ్డి, చందర్‌రావుయాదవ్, అనంత రెడ్డి తదితరులు ఉన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలి

హైదర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్‌లోని శాస్త్రినగర్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓట్లు వేసి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, శ్రావణ్‌కుమార్, భద్రయ్య, వేముల ఆంజనేయులు, బాబు, రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

షేక్‌పేట్‌లో..

రాయదుర్గం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం షేక్‌పేట్‌లో మాజీ ఎమ్మెల్యే సురేందర్, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

ఘనంగా జ్వాలాతోరణం వేడుకలు

భెల్‌కాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి, జ్వాలాతోరణం వేడుకలను భెల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. సతీ సమేతుడైన శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలను సుగంధ పుష్పాలు, ముత్యాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పల్లకీపై ఊరేగించారు. దేవాలయ గోపురం ఎదుట ఏర్పాటు చేసిన జ్వాలాతోరణం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఉత్సవ మూర్తులను తోరణం కింద నుంచి ఊరేగించారు. పౌర్ణమి సందర్భంగా యోగేశ్వర స్వామికి మహాన్యాసక ఏకాదశ రుద్రాభిషేకం, విశేష ఫల పంచామృతాభిషేకం జరిగాయి. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా దీపోత్సవం నిర్వహించారు.

నేడు మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం

అల్లాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ మోతీనగర్‌లోని కమ్యూనిటీ హాల్ ఆవరణలో నేడు బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం జరగనుందని జనసేన పార్టీ నేత, కాపు సంఘం ప్రతినిధి దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు. సాయంత్రం 6 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. లక్ష్మణ్, ఎమ్మెల్యే మల్క కొమురయ్య, అపెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్య, సామాజిక నాయకుడు ఆలపాటి లక్ష్మీనారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 40, బెండకాయ 45, పచ్చి మిర్చి 23, బజ్జి మిర్చి 28, కాకరకాయ 45, బీరకాయ 40, క్యాబేజీ 18, బీన్స్ 75, క్యారెట్ 65, గోబి పువ్వు 30, దొండకాయ 40, చిక్కుడు కాయ 50, గోరు చిక్కుడు 65, బీట్‌రూట్ 45, క్యాప్సికం 40, ఆలుగడ్డ 28, కీర 20, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లి పొరక 55, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 40, ఆ కాకర కాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



సెవెన్‌హిల్స్ దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్



శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఆలయాలకు కార్తీక శోభ

చందానగర్/మియాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించకుని బుధవారం చందానగర్, మియాపూర్ డివిజన్ల పరిధిలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మియాపూర్ ధర్మపురి క్షేత్రంలోని శివాలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందానగర్ డివిజన్‌లోని లక్ష్మీగణపతి ఆలయంలో మహిళలు పూజలు చేసి దీపాలు వెలిగించారు. వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విశేష పూజలు చేశారు. హుడా కాలనీ శివాలయం, మదీనగూడ వెంకటేశ్వరస్వామి ఆలయం, మాదాపూర్ డివిజన్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయం, మియాపూర్ ఆల్విన్ కాలనీలోని శివాలయం, వెమనరెడ్డి కాలనీలోని రామాలయం సహా పలు ఆలయాలకు భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు.

నిజాంపేట్ రోడ్డులో..

హైదర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట్ రోడ్డులోని జరిగిన సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.



హుడా కాలనీ శివాలయంలో..



చందానగర్‌లోని వినాయకుడు, శివాలయంలో పది వేల దీపాంతాలు



సమావేశంలో పాల్గొన్న కాపు, మున్నూరుకాపు, కాంగ్రెస్ నాయకులు

నవీన్‌యాదవ్‌కు మద్దతుగా కాపు సంఘాల సమావేశం

గచ్చిబౌలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా కాపు, మున్నూరు కాపు, బీసీ సంఘాల నాయకులు మాజిస్టిక్ గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమంతరావు, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఆకుల లలిత, గాలి అనిల్ పాల్గొని పార్టీ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాపుసంఘం నాయకులు మిర్యాల రాఘవరావు, మిర్యాల ప్రీతం, సిద్ద శ్రీరామ్, శివకుమార్, మాధవరావు, రమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్‌లో కాంగ్రెస్ తరఫున ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

రహ్మత్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం..

రహ్మత్‌నగర్‌లో పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరించి, మరింత అభివృద్ధికి కాంగ్రెస్‌కు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

సీపీఐ నాయకుల ప్రచారం..

హైదర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా బుధవారం ఎర్రగడ్డ, మోతీనగర్, సంజయ్‌నగర్, కల్యాణ్‌నగర్‌లో సీపీఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జి.కృష్ణ, నాయకులు మనోచారి తదితరులు పాల్గొన్నారు.


TRS
కుత్బుల్లాపూర్
నియోజకవర్గ ప్రజలకు
కార్తీక మాసం
శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి
దినపత్రికకు
23వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ కె.పి. వివేకానంద్, బి.ఇ.
బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్,
ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్
నియోజకవర్గం
From
Fleming Laboratories
East Coast Magnites Pvt. Ltd.
Vasudha Pharma Ceuticals
Andhra Polymers Pvt. Ltd.

భక్తిశ్రద్ధలతో కార్తీకపౌర్ణమి


కార్తీకమాస పూజల్లో పాల్గొన్న భక్తులు

షాపూర్‌నగర్, నవంబర్ 5 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమిని భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. బుధవారం సూరారం, జగద్గిరిగుట్ట, చింతల్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, గాజులరామారం తదితర ప్రాంతాల్లోని శివాలయాల్లో భక్తులు కార్తీక పూజలు నిర్వహించారు. అభిషేకాలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. సూరారంలోని ఉమా మహేశ్వరాలయంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం నుంచే ప్రారంభమైన పూజల్లో సత్యనారాయణ వ్రతం, సాయంత్రం జ్వాలా తోరణం, పల్లకిసేవ, లక్షవత్తుల దీపారాధన తదితర పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొన్నట్లు ధర్మకర్త మదన్‌గౌడ్ తెలిపారు.


జగద్గిరిగుట్ట ముగ్దుంనగర్‌లోని ఆలయంలో కార్తీక దీపానికి దణ్ణం పెట్టుకుంటున్న యువతి


చింతల్‌లో శివుడికి క్షీరాభిషేకం చేస్తున్న భక్తులు


శివాలయంలో కార్తీక దీపాలు ముట్టిస్తున్న భక్తులు


గాజులరామారంలోని నల్లగుట్ట శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో శివలింగాకారంలో 730 ప్రమిదలను వెలిగిస్తున్న న్యాయవాది సీతారామ్ దంపతులు, కుత్బుల్లాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి)

రోడ్డు మధ్యలోని విద్యుత్ స్తంభాలను తొలగించాలి

గాజులరామారం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాల వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గాజుల రామారం చౌరస్తా నుంచి చిత్తారమ్మ దేవి ఆలయానికి వెళ్లే ప్రధాన రోడ్డును అధికారులు వాహనదారుల సౌకర్యార్థం విస్తరించారు. అయితే, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండా కొత్త రోడ్డు వేయడం వల్ల ఆ రోడ్డు నిరుపయోగంగా మారింది. లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్డును విస్తరించినా అవి ప్రజలకు నిరుపయోగంగా మారిందని స్థానికులు అంటున్నారు.. అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.


రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు

ప్రజాసేవకు జీవితాన్ని అంకితమిచ్చిన పాండు

కుత్బుల్లాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కేఎం పాండు 7వ వర్ధంతిని చింతల్‌లో బుధవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్‌లు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, కేఎం పాండు తన జీవితమంతా ప్రజాసేవకు, కుత్బుల్లాపూర్ అభివృద్ధికి అంకితమిచ్చారన్నారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా జీడిమెట్లను ఏర్పాటు చేయించి లక్షలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


కేఎం పాండు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ కార్పొరేటర్ గౌరీష్ తదితరులు

నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

కుత్బుల్లాపూర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ మాణిక్యనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం నవ గ్రహ విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్‌తో కలిసి పూజలు చేశారు. సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఉపాధ్యక్షుడు అంజనేయులు,జయేందర్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.


మహ్మద్ అజీజ్‌ను పరామర్శిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

బీజేపీ నేతకు ఎంపీ ఈటల పరామర్శ

జీడిమెట్ల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సుభాష్ నగర్ డివిజన్ బీజేపీ మైనార్టీ మోర్చా మాజీ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్ ఆరోగ్య పరిస్థితి కొద్ది రోజులుగా బాగాలేదు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఈ విషయం తెలియడంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంఎస్ వాసుతో కలిసి అజీజ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ, వైద్య సేవలు అందించేందుకు అండగా ఉంటామని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో బీజేపీ నాయకులు గిరివర్ధన్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, సత్తిబాబు రాజు, కేశవయాదవ్, మారుతీనాయుడు, చందూ, రాజేష్, వినయ్ తదితరులు ఉన్నారు.

హుక్కా సెంటర్‌పై ఎస్‌ఓటీ దాడి

- రూ. లక్ష విలువ చేసే 'సరుకు' స్వాధీనం
- పోలీసుల అదపులో నిర్వాహకుడు, మరో ఇద్దరు

నిజాంపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నిజాంపేటలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న నిషేధిత హుక్కా సెంటర్‌పై బుధవారం ఎస్ఓటీ పోలీసులు దాడి చేశారు. డీఐ కాఫీ షాపు నిర్వాహకుడు హుక్కా సెంటర్ నిర్వహిస్తున్నట్టు అందిన పక్కా సమాచారంతో ఎస్ఓటీ సీఐ శివకుమార్, ఎస్ఐ రవికుమార్ తమ సిబ్బందితో కలిసి దాడి చేశారు. సెంటర్ నిర్వాహకుడు చైతన్యతో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. దాదాపు రూ. లక్ష విలువ చేసే 17 హుక్కా ప్యాకెట్లును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


సుదర్శన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీశైలంగౌడ్ తదితరులు

ప్రభుత్వ సలహాదారుకు శుభాకాంక్షలు

షాపూర్‌నగర్, నవంబర్ 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్‌రెడ్డిని బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో పాటు శ్రీశైలంగౌడ్ రాష్ట్ర సచివాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ

సూరారం డివిజన్ అభివృద్ధే ధ్యేయం

- కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

షాపూర్‌నగర్, నవంబర్ 5(ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. బుధవారం సూరారం డివిజన్ మార్కండేయనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్నేళ్లుగా ఎన్నో సమస్యలను పరిష్కరించామని, రానున్న కాలంలో కూడా అంతే దీక్షతో సమ్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే సహకారం తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది.